కాలనీల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి

రామగిరి, జూన్ 20: నల్లగొండ పట్టణంలోని పలు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌కు సీపీఐ నల్లగొండ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, డ్రైనేజీ సమస్యలు పరిష్కారించాలని, పింఛన్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కేఎస్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి, వీరయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ బడుల్లో సర్వే

రామగిరి, జూన్ 20: నల్లగొండ డైట్‌లోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, కేసరాజుపల్లి, ఆర్‌పీరోడ్డు, బోట్టుగూడ, జేబీఎస్‌లోని ప్రభుత్వ పాఠశాలను సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించి మౌలిక వసతులపై సర్వే చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దండెంపల్లి సత్తయ్య, ఎండీ సలీం తదివతరులు పాల్గొన్నారు.

త్రిపురారం ఎస్ఐగా నరేశ్

త్రిపురారం, జూన్ 20: త్రిపురారం ఎస్ఐగా కైగూరి నరేశ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రసాద్ పెద్దవూర మండలానికి బదిలీ అయ్యారు. మిర్యాలగూడ షీటీంలో పని చేస్తున్న కైగూరి నరేశ్ త్రిపురారానికి బదిలీపై వచ్చారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నరేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి

శాలిగౌరారం, జూన్ 20 : పేదలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ మండల సుశృత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం సీనియర్ నాయకుడు వీపూరి పరంకుశం, వెంకటరమణ, దునక వెంకన్న, మాదు వెంకన్న, సైదులు, సయ్యద్ ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

శాలిగౌరారం, జూన్ 20 : మండల పరిధిలోని చిత్తలూర్ గ్రామానికి చెందిన గిరగాని నరేశ్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందారు. పదో తరగతి స్నేహితులు వాట్సప్ ద్వారా విషయం తెలుసుకుని రూ.58 వేలను పోగు చేశారు. ఆ డబ్బును శుక్రవారం ఇంటికి వెళ్లి మృతుడి భార్యకు అందజేశారు. పూర్వ స్నేహితులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల దోపిడీని అరికట్టాలి

మిర్యాలగూడ, జూన్ 20: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడీని అరికట్టాలని కోరుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పలు ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేయడమేకాకుండా తమ పాఠశాలల్లోనే యూనిఫాం, టై, బెల్టులను కొనుగోలు చేయాలనే నిబంధన పెడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో తాళ్లపల్లి సురేశ్, ఇస్లావత్ సైదానాయక్, పరంగి సురేశ్, గాదగోని మహేశ్‌గౌడ్, లావూరి రవీందర్‌నాయక్, సయ్యద్‌ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ వోసీ అందజేత

నిడమనూరు, జూన్ 20 : మండల పరిధిలోని బంకాపురం గ్రామానికి చెందిన శిలివేరు ధనలక్ష్మి శస్త్రచికిత్సకు అవసరమైన ఎల్‌వోసీ చెక్కును ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారం అందజేశారు. ఇటీవల ధనలక్ష్మి అనారోగ్యానికి గురై శస్త్రచికిత్స కోసం హైదరాబాద్ నిమ్స్ దవాఖానలో చేరారు. ధనలక్ష్మి దయనీయ పరిస్థితిని బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కోటిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కోటిరెడ్డి చొరవతో రూ.2 లక్షల విలువైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుంచి ఎల్‌వోసీ మంజూరు చేయించారు.

పీహెచ్‌సీలో సమ్మె నోటీసు అందజేత

మిర్యాలగూడ, జూన్ 20: జూలై 9న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా ఆశా కార్యకర్తలు శుక్రవారం పట్టణంలోని బంగారుగడ్డ పీహెచ్‌సీలో సమ్మె నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, ఆశాలు నాగలక్ష్మి, మల్లేశ్వరి, నిర్మల, వసంత, పిచ్చమ్మ, జాహీదా, మహిమూదా, సుజాత, సుభాషిని, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యూనియన్ డే వేడుకలు

చందంపేట(దేవరకొండ), జూన్ 20 : దేవరకొండ ఎస్‌బీఐలో శుక్రవారం స్టాఫ్ యూనియన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వీటీ, సీఎం ఫణిదర్‌తో కలిసి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. తారక్‌నాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాండునాయక్, వెంకట్‌రాం, చరణ్, శ్రీనివాస్, గోపాలకృష్ణ, శాంతానాయక్, సాయి, కిశోర్, శ్రీనయ్య, వెంకన్న, మనీషా, స్వాతి, నీరజ, ఖాజా, వెంకట్, పవన్‌నాయుడు, జయప్రకాశ్, సాయి అనుదీప్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కంపసాగర్‌లో అవగాహన కల్పిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో మమత

బాలికలకు అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

త్రిపురారం, జూన్ 20: బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని త్రిపురారం పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ కమలమ్మ అన్నారు. ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శుక్రవారం కంపసాగర్‌లోని మోడల్ స్కూల్‌లో బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు పరిశుభ్రత పాటించాలన్నారు. మిడ్ లెవల్ హెల్త్ ఆఫీసర్ భవాని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, వెంకటమ్మ, విజయలక్ష్మి, ఏఎన్ఎం లీలావతి, డీసీపీవో రమణి పాల్గొన్నారు.

ఆడపిల్లల రక్షణకు చర్యలు

మునుగోడు, జూన్ 20 : ఆడపిల్లలకు రక్షణకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని సీపీడీఓ లావణ్యాకుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపులే బాలికల కళాశాలలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ నర్మద, డాక్టర్ మాధురి పాల్గొన్నారు.

ఆడపిల్లల సాధికారితపై విద్యార్థినులకు అవగాహన

మిర్యాలగూడ, జూన్ 20 : ఆడ పిల్లల సాధికారత అనే అంశంపై మండలంలోని అవంతీపురం కేజీబీవీలో శుక్రవారం సీడీపీవో మమత బాలికలకు వివరించారు. బాలికల వ్యక్తిగత పరిశుభ్రత, విద్య ప్రాముఖ్యత, రుతుక్రమ సమస్యలు, బాల్య వివాహాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ నెంబర్స్, మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు 18 సంవత్సరాలు, అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఆయుర్వేద డాక్టర్ హేమాంజలి, ఐసీపీఎస్ వెంకన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, ఉపాధ్యాయులు గీత, కృష్ణవేణి, నాగమణి, పద్మ, అరుణ, శోభారాణి, స్రవంతి, ఏఎన్ఎం భవాని, ఆశాలు రుక్మిణి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో కిశోర బాలికలకు అవగాహన

తిరుమలగిరి(సాగర్), జూన్ 20: మండల కేంద్రంలోని కేజీబీవీలో కిశోర బాలికలకు శుక్రవారం బాల్య వివాహాలు, హెల్ప్‌లైన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ అనసూర్య మాట్లాడుతూ మేనరికం వివాహాలతో పుట్టబోయే బిడ్డలో ఎదుగదల ఉండదన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, హెల్ప్‌లైన్ 1098, 181, 100ల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐసీపీసీ మహేశ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, అంగన్‌వాడీ టీచర్లు కళావతి, రమణ, పుష్ప, పాపమ్మ, కేజీబీవీ ఎస్‌వో కవిత, హిమబింధు, కృష్ణవేణి, బ్యూలారాణి, పుష్పలత, విమల, ఏఎన్ఎం విజయ, వైద్యులు మంజుల, ఆశ ఎల్లమ్మ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి

నకిరేకల్, జూన్ 20 : కిశోర బాలికలు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని సీడీపీవో ఆగస్ర అంజుమ్ అన్నారు. శుక్రవారం నకిరేకల్ ఎస్ఎల్‌బీసీలోని బాలికల గురుకుల పాఠశాలలో కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, ఎంఎల్‌హెచ్‌పీ శృతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునిత, భవాని, టీచర్ వెంకటరమణ, డిహెచ్ఇడబ్ల్యూ శ్రీదేవి, అశ్రిత తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, జూన్ 20 : అర్హులైందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం మండలంలోని పైలెట్ గ్రామం జువ్విగూడెంలో 42 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విడతలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. బత్తుల ఉషయ్య, దూదిమెట్ల సత్తయ్య, సట్టు సత్తయ్య, వడ్డె భూపాల్, బండ సాగర్‌రెడ్డి, ఐతరాజు యాదయ్య ఉన్నారు.

జువ్విగూడెంలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నకిరేకల్, జూన్ 20 : అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ నిచ్చారు. శుక్రవారం మండలంలోని మండలాపురంలో నూతనంగా నిర్మించనున్న 45 ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ నెల 22న నియోజకవర్గంలోని 3,500 మంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర రావు, మండల ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, ఎంపీడీవో చంద్రశేఖర్, హౌజింగ్ ఏఈ మధుశాలిని, పంచాయతీ కార్యదర్శి నాగమణి, మాజీ సర్పంచులు దండి నాగేశ్వర రావు, తీగల జంగయ్య, నాయకులు గాదగోని కొండయ్య, బచ్చుపల్లి గంగాధర్‌రావు, లింగాల వెంకన్న పాల్గొన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం

చిట్యాల, జూన్ 20 : చిట్యాల పట్టణానికి చెందిన కార్ ఓనర్ డ్రైవర్ మహమ్మద్ ఇస్మాయిల్ అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం చిట్యాల కార్ అసోసియేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.17 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్ అసోసియేషన్ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, ఉపాధ్యక్షుడు అమరోజు వెంకన్న, కోశాధికారి నిరంజన్, ప్రధాన కార్యదర్శి విఠల్, కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన శ్రీను, బూడిద శేఖర్, ఎస్‌కే ఇబ్రహీం, అమరోజు మదన్ , మేకల వెంకన్న, ఎస్‌కే జావేద్, జిట్ట వెంకన్న, జిట్ట దశరథ, పురం ప్రశాంత్ పాల్గొన్నారు.

వెల్మినేడులో..

మండలంలోని వెల్మినేడు గ్రామానికి చెందిన అంతటి అజయ్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. అతను అదే గ్రామంలోని అరేనా కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఆ కంపెనీలో తోటి ఉద్యోగులు శుక్రవారం అజయ్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.64,500లను ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో ఉద్యోగులు గోలి నరేశ్, సైదులు, రాజేశ్, అరుణ్, జయక్రిష్ణ, ఉమ్మెత్తుల మల్లికార్జున, సత్యనారాయణ, గడ్డం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లోనే చిన్నారుల భవిష్యత్‌కు బాటలు

అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్ మణెమ్మ

నిడమనూరు, జూన్ 20 : చిన్నారుల భవిష్యత్‌కు అంగన్‌వాడీల్లోనే బాటలు వేస్తాయని ముకుందాపురం అంగన్‌వాడీ కేంద్రం-1 టీచర్ అంబటి మణెమ్మ అన్నారు. శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారుర. కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ సలీం పాషా, పంచాయతీ కార్యదర్శి నూనె వెంకట్రావు, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

గుర్రంపోడ్, జూన్ 20 : మండలంలోని పల్లిపహాడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసులు దుస్తులను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ నజీర్, హెచ్ఎం కిరణ్‌కుమార్, టీచర్ గ్లోరీ ఇవాంజలిన్ పాల్గొన్నారు.

శివనేనిగూడెంలో..

చిట్యాల, జూన్ 20 : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భారతీయ విద్యా భవన్ అకాడమిక్ డైరెక్టర్ బండ రమాదేవి నోట్‌బుక్స్ పంపించారు. హెచ్ఎం బండ మోహన్‌రెడ్డి శుక్రవారం విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్రా నరేందర్‌రెడ్డి, గంగుల కృష్ణ, కొప్పుల ఉపేందర్ పాల్గొన్నారు.

పల్లిపహాడ్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

నిడమనూరు, జూన్ 20 : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు భూ భారతి చట్టం అమలే నిదర్శనమని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో భూ భారతి రెవెన్యూ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తోందన్నారు. రెవెన్యూ సదస్సుల చివరి రోజున దరఖాస్తులు సమర్పించేందుకు ప్రజలు భారీగా తరలిరావడంతో రైతు వేదిక కిక్కిరిసి పోయింది. తహసీల్దార్ జంగాల కృష్ణయ్య దరఖాస్తులను స్వీకరించి రశీదులు అందజేశారు. కార్యక్రమంలో గిర్దావర్ దాడి రాజిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ విరిగినేని అంజయ్య, నాయకులు ఉన్నం చిన్నవీరయ్య, బొల్లం బాలయ్య, కుంచం సతీశ్, ఏఈవో విజయచంద్ర, వింజమూరి ప్రభాకర్ తదితరులున్నారు.

సీఐగా సతీష్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

హాలియా, జూన్ 20 : హాలియా సీఐగా దేవిరెడ్డి సతీష్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హాలియా సీఐగా పని చేసిన జనార్ధన్‌గౌడ్ బదిలీ అయ్యారు. హాలియాలో ఎస్ఐగా పని చేసిన సతీష్‌రెడ్డికి సీఐగా పదోన్నతి రావడంతో ఇక్కడే బాధ్యతలు చేపట్టారు.

హాలియా ఎస్ఐగా సాయి ప్రశాంత్

హాలియా ఎస్ఐగా సాయిప్రశాంత్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడి ఎస్ఐగా పని చేసిన దేవిరెడ్డి సతీష్‌రెడ్డి సీఐగా పదోన్నతి పొందారు. తిప్పర్తిలో ఎస్ఐగా పని చేసిన సాయిప్రశాంత్ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

జప్తివీరప్పగూడెం హెచ్ఎంగా కోటయ్య

మిర్యాలగూడ, జూన్ 20: మండలంలోని జప్తివీరప్పగూడెం హెచ్ఎంగా గుడిపాటి కోటయ్యను నియమిస్తూ డీఈవో బొల్లారం భిక్షపతి ఉత్తర్వులు జారీ చేశార. కోటయ్య శుక్రవారం పాఠశాలలో బాధ్యతలు స్వీకరించారు. పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయులు యడవెల్లి దామోదర్‌రెడ్డి, పోరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం, చంద్రకళ, సీతారాములు, రవికుమార్, రేణుక తదితరులు ఆయనను అభినందించారు.

తిప్పర్తి ఎస్ఐగా శంకర్

తిప్పర్తి, జూన్ 20: తిప్పర్తి మండల ఎస్ఐగా శుక్రవారం శంకర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ సాయి ప్రశాంత్ హాలియాకు బదిలీ అయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

కేతెపల్లి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

నల్లగొండ, జూన్ 20: విధుల్లో నిర్లక్ష్యం వహించిన కేతెపల్లి గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ప్రకటించారు. కేతెపల్లిలో 2015-16లో పంచాయతీ రివిజన్ రిజిస్టర్లో నమోదు చేయకుండానే ఇంటి ధ్రువపత్రాన్ని మంజూరు చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ సమయంలో కార్యస్థలాన్ని ముందుస్తు అనుమతి లేకుండా వెళ్లకూడదని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు.

కార్యదర్శులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు: కలెక్టర్

నల్లగొండ, జూన్ 20 : పంచాయతీ కార్యదర్శులు సివిల్ వివాదాలతో పాటు కోర్టు పరిధిలోని సివిల్ కేసుల్లో తలదూర్చవద్దని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. కొన్ని పంచాయతీల్లో న్యాయస్థానాల్లో ఉన్న కేసులకు సంబంధించిన భూముల్లో ఇంటి నెంబర్లు ఇస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి విషయాల్లో ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. వివాదాల్లో ఉన్న ఇండ్లు, భూములకు సంబంధించిన ఇంటి నెంబర్లు ఇవ్వటంలో, ఆస్తి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయటం నిలిపివేయాలన్నారు. ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారం అందించాలి

చండూరు, జూన్ 20 : విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహారంతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని మండల స్పెషల్ అధికారి నాగేశ్వర్ అన్నారు. శుక్రవారం బోడంగిపర్తిలోని మంచికంటి గోపమ్మ స్మారక ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, మహాత్మాజ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాలలను సందర్శించారు. గురుకులంలోని తరగతి గదులను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టోర్ రూంలోని కూరగాయలను, బియ్యం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరి, హెచ్ఎం రామకృష్ణ, శంకర్‌రెడ్డి, గంగాధర్, కార్యదర్శి వెంకటేశం పాల్గొన్నారు.

సంఘబంధం గ్రామ సంఘాలకు శిక్షణ

త్రిపురారం, జూన్ 20: సంఘబంధం గ్రామ సంఘాలకు ఎన్నికైన సభ్యులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఏపీఎం అశోక్ తెలిపారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల్లో నూతనంగా ఎన్నుకున్న సంఘబంధం పదాధికారులకు శుక్రవారం మండల సమాఖ్య కార్యాలయంలో శిక్షణ ఇచ్చారు. సెర్ప్ సీఆర్‌పీ తిరుమల, సుమతి, సీసీలు దేవ్‌సింగ్, హేమానాయక్, మురళీ, శ్రీనిధి ఆర్ఎం శ్రీలేఖ, ఎంఎస్ అలివేలు, కోశాధికారి నాగలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం : సీపీఐ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సత్యం

దామరచర్ల, జూన్ 20 : ప్రజా సమస్యలపై సీపీఐ నిరంతర పోరాటం చేస్తోందని ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక సమానత్వం, సమసమాజ స్థాపన కోసం పార్టీ కృషి చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాదాద్రి పవర్‌ప్లాంటులో భూనిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సయ్యద్, దామరచర్ల, వేములపల్లి కార్యదర్శులు లింగానాయక్, జిల్లా యాదగిరి, శాంతి, పోలేపల్లి ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

గుర్రంపోడ్, జూన్ 20 : భూ భారతి రెవెన్యూ సదస్సులతో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమవుతాయని నాయబ్ తహసీల్దార్ ఎండీ ఫరీరుద్దీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఉట్లపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ఐ హకీం, పంచాయితీ కార్యదర్శి నవనీత, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

'ఆదర్శ'లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

చందంపేట(నేరెడుగొమ్ము), జూన్ 20 : నేరెడుగొమ్ము మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న గ్రాడ్యుయేట్ టీచర్ పోస్టులను గంటల ప్రాతిపదికన భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కుర్ర శిరీష శుక్రవారం తెలిపారు. పీజీటీ ఇంగ్లిష్-1, పీజీటీ బాటనీ-1, పీజీబీ పొలిటికల్ సైన్స్-1 పోస్టుల భర్తీకి ఈ నెల 23 నుంచి 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ఎస్‌హెచ్‌జీలకు సహకారం అందిస్తాం: కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

నల్లగొండ, జూన్ 20: స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉత్పత్తులు, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందిస్తామని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో డీఆర్‌డీఏ, ఇండస్ట్రీస్, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళా సంఘాలు పరిశ్రమలు స్థాపిస్తే రుణాలు ఇవ్వడంతో అన్ని రకాలుగా సహకరిస్తామని చెప్పారు. సమావేశంలో డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, ఏపీడీ శ్రవణ్ కుమార్, ఆలివ్ సంస్థ కార్యదర్శి పద్మజ, పద్మావతి, లక్ష్మీప్రియ, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

అడవిదేవులపల్లి, జూన్ 20: మండలంలో ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాగ్యానాయక్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని జేసీబీ, ట్రాక్టర్ యజమానులు అనుమతి తీసుకోకుండా మట్టిని తవ్వినా.. తరలించినా ఆ వాహనాలను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు అప్పగించడంతో పాటు యజమానులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

22న శ్రీనివాస టౌన్‌షిప్ బాధితుల సమావేశం

చిట్యాల, జూన్ 20 : చిట్యాలలోని శ్రీనివాస టౌన్ షిప్ బాధితుల సమావేశాన్ని ఈ నెల 22న వెంచర్‌లో ఏర్పాటు చేస్తున్నట్లు బాధితుడు బత్తుల జనార్ధన్‌తో పాటు మరో ఉపాధ్యాయుడు తెలిపారు. చిట్యాలలో దాదాపు ఐదు సంవత్సరాల క్రితం ఆ వెంచర్ ఓనర్లు వెంకట్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, శంకర్‌గౌడ్ డెవలపర్ తిరుపతి రెడ్డి దాదాపు 30 నుంచి 40 మంది వద్ద ఒక్కొక్కరి నుంచి లక్షల రూపాయలు అడ్వాన్స్‌గా తీసుకుని